**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/177/2018. తేది:28-11-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

వ్యవసాయ విస్తరణ విభాగంలో విశిష్ట సేవలు అందించినందుకు గానూ ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విస్తరణ విద్యాసంస్థ డైరెక్టర్ డా॥కె.మధుబాబుకు ఉత్తమ విస్తరణ ప్రొఫెషనల్ అవార్డు లభించింది. జాతీయస్థాయిలో సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ (ఆగ్రా) ప్రతీయేటా విస్తరణ విద్యారంగంలో విశిష్ట సేవలం దించిన శాస్త్రవేత్తలకు, ఆచార్యులకు అవార్డులు అందజేస్తుంటారు. ఇటీవల సిక్కింలో జరిగిన 9వ జాతీయవిస్తరణ సదస్సులో ఈ అవార్డును డా॥మధుబాబు అందుకున్నారు. సిక్కిం రాష్ట్రం లోని గ్యాంగ్‌టక్‌లో ఈ సదస్సు జరిగింది. ఇందుకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 425 మంది పాల్గొన్నారు. "వాతావరణ మార్పుల కనుగుణంగా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం-నవకల్పనలు అన్న థీమ్‌తో ఈ సమావేశాలు జరిగాయి. ఉత్తమ ఎక్స్‌టెన్షనల్ ప్రొఫెషనల్ అవార్డు పొందిన డా॥మధుబాబును ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు ప్రత్యేకంగా అభి నందించారు.

పౌరసంబంధాల అధికారి